

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

13 జనవరి 2026 పేజీలు : 08 మంగళవారం


## సంక్షేమం, అభివృద్ధి కూటమి
# ప్రభుత్వంతోనే సాధ్యం



- పీ4 స్ఫూర్తితో సంపన్నులు అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు
- 1 కోటి 37 లక్షలతో మిక్కిలింపేట పేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- గత ఐదేళ్లలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు
- ప్రజలకు సేవ చేయడం కోసం నేను విపిఆర్ రాజకీయాలలోకి వచ్చాం
- ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు వేలాదిగా ఉద్యోగ అవకాశాలు
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.

03 పేజీలో

---

- 2029లో కూడా కూటమిదే విజయం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి ఆగలేదు
- ప్రతిక్షణం ప్రజల కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు
- కందుకూరులో దాదాపు 250 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకం
- నియోజకవర్గ అభివృద్ధికి నాగేశ్వరరావు ఎంతో శ్రమిస్తున్నారు
- వీపీఆర్ నేత్ర ద్వారా ప్రతి గ్రామంలో కంటి వెలుగులు
- సేవ కోసమే వీపీఆర్ ఫౌండేషన్ ఏర్పడింది
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



## సీఎం చంద్రబాబు పాలనలో..
# ప్రతి ఇంటా సంతోషం

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఇంట సంతోషం కనిపిస్తోందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 2029లో కూడా కూటమి ప్రభుత్వమే వస్తుందని చెప్పారు. లింగసముద్రం మండలం అంగిరేకులపాలెం, జంగాలపల్లిలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అంగిరేకుల పాలెంలో సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్లను వారు ఓపెన్ చేసారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి కళ్లలో నేడు సంతోషం కనిపిస్తోందంటే, అది సీఎం చంద్రబాబు పాలన వల్లే సాధ్యమన్నారు. ప్రతి గ్రామంలో అభివృధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 1వ తేదీనే పింఛన్లు అందిస్తున్నారని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు. ప్రజలకు అవసరం అయిన పనులు మాత్రమే చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు అందు బాటులో ఉంటూ పని చేస్తున్నారన్నారు. కందుకూరు మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలవడంలో ఆయన కృషి చాలా ఉందన్నారు. నియోజకవర్గంలో వివిధ బ్రిడ్జిల ఏర్పాటు కు కృషి చేస్తున్నారని చెప్పారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2017లో ఏర్పాటు చేసిన ప్లాంట్స్ కూడా ఇప్పటికీ పని చేస్తున్నాయని

-మిగతా 2లో

---

## రేపటి విజయం కోసం
# కలిసి నడుద్దాం

**వైసీపీ నేతలు మిథున్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి**



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రేపటి విజయం కోసం మనమంతా కలిసి నడుద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని డీఆర్ ఉత్తమ్ హెూటల్‌లో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి రీజినల్ కో ఆర్డినేటర్, ఎంపీ మిధున రెడ్డి, ఎంపీ గురుమూర్తి, తిరుపతి పార్లమెంట్ పరిశీలకులు మేడా రఘునాథరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్తలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

-మిగతా 2లో

---



వివరాలు 2లో

## రూ.358 కోట్లతో
# నియోజకవర్గ అభివృద్ధి

- ఆర్డీఎస్ఎస్‌తో నిరంతర, నాణ్యమైన విద్యుత్
- మనుబోలు మండలం పిడూరు, కాగితాలపూరులో అభివృద్ధి
- పనుల ప్రారంభోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

పిడూరులో రూ.1.50 కోట్లతో, కాగితాలపూరులో రూ.3.80 పూర్తి చేసిన త్రీఫేజ్ విద్యుత్ లైన్ల వ్యవస్థలకు ప్రారంభోత్సవం చేపట్టారు. కాగితాలపూరులో రూ. 32 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

---



02 పేజీలో

## నిర్ణీత గడువులోపు
# అర్జీలు పరిష్కరించండి

కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డీపీఓ వసుమతి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, డ్వామా పీడీ గంగ భవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత

- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బుచ్చిరెడ్డిపాళెంలో 3కె రన్
- "సే నో టు గాంజ" నినాదంతో తలపెట్టిన 3కె రన్.. దారి తప్పిన యువతకు సందేశం
- అసాంఘిక శక్తుల పాలిట సింహ స్వప్నం పోలీసు శాఖ
- కష్టపడి చదవండి, తల్లితండ్రుల ఆశలు వమ్ము చేయకండి
- 3కె ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** యువత సన్మార్గంలో నడవాలని స్నేహితుల్లో ఎవరైనా దారి తప్పి ఉంటే వారిని సంస్కరించాల్సిన బాధ్యత కూడా యువతపై ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బుచ్చిరెడ్డిపాళెం డీఎల్ఎన్ఆర్ హైస్కూల్ వద్ద నుంచి ప్రారంభమైన 3కె రన్‌ను ఆమె పచ్చా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. "సే నో టు గాంజ" నినాదంతో తలపెట్టిన 3కె రన్ దారి తప్పిన యువతకు సందేశం లాంటిదన్నారు. యువశక్తిని సరైన దిశలో మళ్ళించడానికి బుచ్చిరెడ్డిపాళెం యువత చేసిన కృషిని ఆమె అభినందించారు. చదువొక్కటే కాకుండా క్రీడలు, 3కె రన్ సందేశాత్మక కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కష్టపడి చదివి కన్న వాళ్ళ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలని ఆమె యువతకు హితవు పలికారు. మత్తు పదార్ధాల సేవనానికి వ్యతిరేకంగా యువత తలపెట్టిన అవగాహన కార్యక్రమం ఒక్క రోజుతో ముగిసి పోకూడదని నిరంతర కొనసాగాలని ఆమె సూచించారు. నెల్లూరు జిల్లా పోలీసు అసాంఘిక శక్తుల పాలిట సింహ స్వప్నంగా పనిచేస్తుందని కొనియాడారు. నేరాల నియంత్రణలో యువత కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఆమె యువతకు పిలుపునిచ్చారు. చెడు వ్యసనాల బారిన పడి దారి తప్పుతున్న యువతను సంస్కరించే బాధ్యత యువతపైనే ఉందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి యువతకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్‌పర్సన్ దొడ్ల విజయ లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మండల రూరల్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాస రావు, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, చేనేత సంఘ నాయ కులు కెవి శేషయ్య, బుచ్చి పట్టణ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రూ.358 కోట్లతో సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి




**మనుబోలు, మేజర్‌న్యూస్ :** పిడూరులో రూ.1.50 కోట్లతో, కాగితాలపూరులో రూ.3.80 పూర్తి చేసిన త్రీఫేజ్ విద్యుత్ లైన్ల వ్యవస్థలకు ప్రారంభోత్సవం చేపట్టారు. కాగితాలపూరులో రూ. 32 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, 18 నెలల పాలనలో రూ.358 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పల్లెల్లో పంచాయతీ కార్యాలయాలతో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు మొదల య్యాయని, ప్రతి ఊరిలో సిమెంట్ రోడ్లను నిర్మించడంతో పాటు తాగునీటి పథకాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. పారదర్శకంగా జరుగుతున్న పనులతో ఇరిగేషన్ వ్యవస్థ పూర్వవైభవం సంతరించుకుంటోందని, ఆర్డీఎస్ ఎస్‌లో భాగంగా విద్యుత్ లైన్ల ఆధునికీకరణను ప్రభుత్వం చేపట్టిందన్నారు. సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్లను త్రీఫేస్‌గా మారుస్తున్నారని, సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.105 కోట్లతో పనులు సాగుతుండగా, జిల్లా వ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారన్నారు. 70 శాతం కేంద్ర నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ పనులు చేపట్టారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 58 ఫీడర్లకు గాను 6 ఫీడర్లలో నూ త్రీఫేజ్ లైన్ల ఏర్పాటు పూర్తి చేయడం పూర్తయిందన్నారు. 28 ఫీడర్లలో ఇప్పటి వరకు పనులే ప్రారంభించకపోవడం సరికాదని, పనులు ప్రారంభించి, పెండింగ్‌లో ఉన్న ఫీడర్ల సంఖ్య 20కి పైగా ఉందన్నారు. ఎక్కువ పరిశ్రమలు ఉండటంతో పాటు ఆక్వా సాగు జరిగే ప్రాంతమైన సర్వేపల్లిలో ఈ పనులు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, అన్ని ఫీడర్ల పరిధిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌తో పాటు అధికారులదేనన్నారు. పిడూరు, యాచవరానికి సంబంధించి రూ.1.60 కోట్లతో, కాగితాలపూరు పరిధిలో రూ.3.80 కోట్లతో పనులు పూర్తి చేశారని, ఇక ఈ గ్రామాల్లో నిరం తర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. వ్యవసా య విద్యుత్ 9 గంటల పాటు సరఫరా అయినా, గ్రామాల్లోని ఇళ్లకు మాత్రం నిరంతర సరఫరా ఉండబోతోందన్నారు. విద్యుత్ కోతలతో పాటు లోఓల్టేజీ సమస్యకు కూడా పరిష్కారమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించండి : కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డీపీఓ వసుమతి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, డ్వామా పీడీ గంగ భవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండలస్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామియానాలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# రేపటి విజయం కోసం కలిసి నడుద్దాం



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నా సరే ప్రాణాలకు తెగించి తమ క్యాడర్ పోరాడుతుందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడటానికి కూడా టీడీపీ భయపడేది.. కానీ ఇప్పుడు మా క్యాడర్ రోడ్డెక్కి పోరాటాలు చేస్తుందన్నారు. జగన్ కోసం ప్రాణాలు ఇచ్చేందుకు క్యాడర్‌తో పాటు మేము కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ క్యాడర్‌ను చూసి తెలుగుదేశం పార్టీ భయపడుతుందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కూడా.. పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందనే విషయం చంద్రబాబుకి ఇప్పటికే అర్థమైందని, ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో.. ఇటీవల నిర్వహించిన కోటి సంతకాల సేకరణతో తేటతెల్లమైందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు కందుకూరు నియోజకవర్గంతో కలిపి వచ్చే ఎన్నికల్లో 11 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఘన విజయం సాధించడంతో పాటు నెల్లూరు, తిరుపతి పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కూటమి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు 2027లో జమిలి ఎన్నికలు వస్తాయన్న ఆతృతలో ప్రజలు ఉన్నారు.. జెమిలి ఎన్నికలు వస్తే వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నెల్లూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్ని రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి చలవేనని, చంద్రబాబు హయాంలో ప్రాజెక్టులకు పైసా నిధులు కూడా కేటాయించలేదన్నారు. ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే మరిచి పోవడం చంద్రబాబుకు అలవాటన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి విషయంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని తెలిపారు.

## సీఎం చంద్రబాబు పాలనలో
# ప్రతి ఇంటా సంతోషం



(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. వీపీఆర్ నేత్ర ద్వారా మూడు మండలాల్లో 15 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు, 8 వేల మందికి అద్దాలు అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 145 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించినట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితో కందుకూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎలాంటి ఢోకా ఉండదన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఎంపీలు అంటే గ్రామాల్లో ఒక్కరోజు కూడా వచ్చేవారు కాదని, కానీ నేడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అంటే నిత్యం ప్రజల మధ్యే తిరుగుతుంటారని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు 3 వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించామని, వందలకోట్ల అభివృద్ధి పనులు కేటాయిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు 10 కోట్ల రూపాయలు ప్రజలకు అందించారన్నారు. బిపిసిఎల్ కంపెనీ, ఇండోసోల్ సోలార్, రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి మాధవి, శ్రీనివాస్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు గురునాథం, మనోహర్, రంగయ్య, వీరస్వామి, సాంబయ్య, రఫీ, ప్రసాద్ మాధవ, రామారావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రూ.1 కోటి 37 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొనేందుకు కొడవలూరు మండలం మిక్కిలింపేట పేట గ్రామానికి విచ్చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 90లక్షలతో మిక్కిలింపేట నుంచి బుచ్చి–రాజుపాళెం ప్రధాన రహదారికి అనుసంధానం చేసే లింక్ రోడ్డు, 36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మిక్కిలింపేట పేట గ్రామంలో 11 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో విధ్వంసం తప్ప అభివృద్ధి జాడే లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రామాల గురించి వివరించారు. గత 20 నెలల్లో కొడవలూరు మండల వ్యాప్తంగా 10 కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులు జరిగితే ఒక్క మిక్కిలింపేట పేట పంచాయతీలోనే 1 కోటి 37 లక్షల రూపాయలు కేటాయించిన విషయాన్ని ప్రజల దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతాంగాన్ని భయ భ్రాంతులకు గురి చేస్తే చంద్రబాబు పాలనలో మీ భూమి – మీ హక్కు అంటూ రైతుల భూములకు భద్రత కల్పిస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 స్ఫూర్తితో సంపన్నులు అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు రావడం హర్షణీయమ న్నారు. మిక్కిలింపేట గ్రామంలో 36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ సెంటర్‌కు స్థలదానం చేసిన దేవేళ్ళ విష్ణువర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. 30 వేల రూపాయలు వెచ్చించి మిక్కిలింపేట గ్రామంలో వీధి లైట్లు వేయించిన దేవేళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి దాతృత్వాన్ని ఆమె కొనియాడారు. సమాజ సేవలో ఉన్నంత తృప్తి మరెందు లోను ఉండదని, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తాము చేసే సమాజహిత కార్యక్రమాల ద్వారా పొందే అనుభూతిని ఈ సందర్భంగా ఆమె వ్యక్తం



చేశారు. తాను, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతోనే రాజకీయాలలోకి వచ్చామన్నారు. చంద్రబాబు పాలనా దక్షతపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, ఇఫ్కో కిసాన్ సెజ్ పెద్ద పారిశ్రామిక వాడగా మారబోతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇప్పటికే 2 ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టేందుకు సన్నాహాలు జరుగుతుండగా 6,675 కోట్లతో 10 గిగావాట్ల సామర్థ్యం గల పవర్ ప్లాంట్ ఏర్పాటుకు టాటా గ్రూప్ ముందుకు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. రానున్న రెండేళ్లలో నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ఎన్నికలకు ముందు చేసిన ప్రతి హామి అమలు చేస్తున్నామన్నారు. అనుభవం ఉన్న నాయకుడు, ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా చేసుకోవచ్చో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో చేసి చూపెడుతున్నారున్నారు. ఈ తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్ కోడూరు బుజ్జిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భూలోక విజయకుమార్, ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, స్థానిక నాయకులు వేణుగోపాలరెడ్డి, సుధాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, కేతు వెంకటరమణా రెడ్డి, చక్కా మదన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుంచం నాగరాజుకు చిన్న పిల్లలు ఉండడంతో చెల్లించి పోయిన ప్రజాసంఘాలు నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సైదాపురం తహసిల్దార్ సుబద్రకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మంగళపూరి చిరంజీవి ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు నాక్కినబోయిన గంగాధర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండిపాకు వెంకటేశ్వర్లు ఎంఎస్‌పి మండల అధ్యక్షులు ఆత్మకూరు పెంచలయ్య ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇనగలూరి ఈశ్వర్ ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి ఇదెతరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూ అధ్యాపకుడుకి కామధేను అవార్డు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు), నెల్లూరులోని రసాయన శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు డా. కృష్ణరెడ్డి ప్రతిష్ఠాత్మక కామధేను అవార్డును అందుకొని విశేష గుర్తింపు సాధించారు. ఈ అవార్డును విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రదానం చేసింది.తిరుపతిలో ఘనంగా నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో విద్య, పరిశోధన, సమాజ సేవ రంగాల్లో డా. కృష్ణరెడ్డి అందించిన విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఎస్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డా. కె.సునీతా డా. కృష్ణ రెడ్డిని అభినందిం చారు. ఆయన సాధించిన ఘనత విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు త్రివేణి, వీరారెడ్డి, వై. విజయ, శ్రీలత, పుండరి తదితరులు అభినందనలు తెలిపారు. డా. కృష్ణరెడ్డి సాధించిన ఈ గౌరవం యువ అధ్యాపకులు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.

# బి.చిరువెళ్ళలో సిమెంటురోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళలో సిమెంటురోడ్డు నిర్మాణపనులను ప్రారంభిస్తూ తెలుగుదేశం నాయకుడు, యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ హుస్సేన్‌అలీ భూమిసూజ చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు హుస్సేన్ సిమెంటురోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు. గ్రామంలో, పంచియతీపరిధిలో అనేక అభివృద్ధి, సేవాకార్యక్రమాలను నిర్వహించే హుస్సేన్ ఈసందర్భంగా మాట్లాడుతూ ఈరోడ్డును నాణ్యంగా వేగవంతంగా పూర్తిచేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తమ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అన్నివీధుల్లో సిమెంట్‌రోడ్లు నిర్మించామని ఆయన తెలిపారు. ప్రజాసమస్యలను, ప్రజావసరాలను మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్నామని హుస్సేన్ పేర్కొన్నారు. గ్రామంలో మంత్రి రామనారాయణరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని హుస్సేన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ నాయబ్‌రసూల్, చల్లామాల్యాద్రిరెడ్డి, చల్లా పుల్లారెడ్డి, చెవుల వెంకటరత్నం, చెవుల శ్రీనివాసులు, చెవుల మాల్యాద్రి, టి.శివకృష్ణారెడ్డి, రావూరు అడివిరెడ్డి, పలువురు టిడిపి కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప కంచె ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామం శివారు ప్రాంతాల రైతులకు సంబంధించిన పంట పొలాల వెంబడి ఇనుప కంచె ఏర్పాటు చేయాలని కృష్ణపట్నం రైతులు సోమవారం అధాని ఫౌండేషన్‌కు విజ్ఞప్తి చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో రాజేష్ రంజన్‌ను రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. పంట పొలాల్లో పశువులు ప్రవేశించి వరి పంటను ధ్వంసం చేస్తున్నాయని ఈ నేపథ్యంలో రాళ్లు నాటుకున్నామని కంచె నిర్మాణం చేయాలని రైతులు వేడుకున్నారు. రైతులకు న్యాయం చేస్తామని ఫౌండేషన్ భరోసా కల్పించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు



## వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నడవలేని దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన ట్రై సైకిల్స్ అందజేత నిర్విఘ్నంగా సాగుతోంది. సోమవారం వీపీఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల దొరవారిసత్రం మండలం తుంగమడుగు గ్రామానికి చెందిన మాలపాటి వెంకటయ్య అనే దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేశారు. కార్తీకమాస లక్ష దీపోత్సవం సందర్భంగా అక్కడ తారసపడిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ ఇస్తామని నాడు వీపీఆర్ దంపతులు హామీ ఇవ్వగా.. సోమవారం ట్రై సైకిల్ అందజేశారు. ఆత్మ విశ్వాసానికి వైకల్యము అడ్డుకాదని వారు పేర్కొన్నారు. దివ్యాంగులు ట్రై సైకిల్స్ ద్వారా తమ జీవితాన్ని ప్రభావవంతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.

**NELLORE URBAN DEVELOPMENT AUTHORITY**

**INVITATION FOR EXPRESSION OF INTEREST (EOI)
FOR THIRD PARTY QUALITY ASSURANCE AGENCY IN
NELLORE URBAN DEVELOPMENT AUTHORITY**

**Roc.No.01/NUDA/EE/EOI/2026** **Dt: 07-01-2026**

Nellore Urban Development Authority here by invites Expression of Interest for Third-Party Quality assurance agency located in Nellore and having certified by NABL Laboratories for various developmental works such as Roads, Drains, Culverts, Buildings and parks etc., under NUDA grants in Nellore Urban Development Authority Jurisdiction for 2 year. Interested agencies/Firms who are having technical competency to perform this assignment can submit their EOI along with Non refundable DD for an amount of Rs.10,000/- (Rupees Ten Thousand only) drawn in favour of the Vice Chairman, Nellore Urban Development Authority payable at any Nationalized banks in AP. For further details contact: **+91 - 9121162485**

**Issue of Tender Schedules : 13 - 01 - 2026 to 28 - 01 - 2026**
**Receipts of Bids : 28 - 01 - 2026 upto 3.00PM**
**Opening of Bids : 28 - 01 - 2026 @ 5.00PM**

**The Vice Chairman, Nellore Urban Development Authority reserves the right to reject or cancel any of / all the bids without assigning any reasons.**

**Vice Chairman
Nellore Urban Development Authority**

# జిల్లా ప్రజలకు పలు సూచనలు చేసిన ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను జిల్లా ప్రజలు ఆనందంగా శాంతి యుతంగా జరుపుకోవాలని, జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలు పటిష్టం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, పేకాట, గుండాట, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని, ఈ ఆటలను నిర్వహించిన వారితోపాటు పాల్గొన్న వారి పైన కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా కోడిపందాలకు వినియోగించే కత్తుల తయారీ, విక్రయాలు చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎవరిని ఉపేక్షించమని ఎస్పీ స్పష్టం చేశారు. అంతేకాకుండా పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు ప్రయాణం చేసే ప్రజలు తమ విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో లాకర్లు భద్రపరుచుకోవాలని లేదా తమ వెంట తీసుకెళ్లి భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా పోలీసు వారు అందుబాటులోకి తీసుకువచ్చిన లాకెడ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొంత ఊర్లకు వెళ్లేవారు సంబంధిత పోలీస్ స్టేషన్కు ముందుగా సమాచారం అందిస్తే ఆ ప్రాంతాల్లో అదనపు భద్రత చర్యలు తీసుకొని తెలియజేశారు. చిన్నపిల్లలు వాహనాలను నడిపినట్లు గాని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గాని గుర్తించిన అటువంటి వారితో పాటు వారి తల్లిదండ్రులను, వాహన యజమానులపై చెట్టిపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రధాన చెక్పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనకి నిర్వహిస్తున్నట్లు అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, సేవనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పై పేర్కొన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి గురించి సమాచారం తెలిసిన పక్షంలో డయల్ 112 ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

### ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న

# అవినీతి అధికారులను విచారణ చేసి చర్యలు తీసుకోండి




**కావలి, మేజన్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో అవినీతి అధికారులను శిక్షించకుండా బడుగు వర్గాల కూలీల కు ఉపాధి లేకుండా చేయడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. సోమవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డిఓకే వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా మొత్తం 2020 నుండి 2025వరకు జిల్లావ్యాప్తంగా వివిధ మండలాలు ఏపీఎంలు స్థానిక ఫీల్డ్ అధికారుల ద్వారా ఉపాధి హామీ పథకం అవినీతిమయం అయిందని అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించకుండా బడుగు బలహీన వర్గాల కూలీలను శిక్షించడం కేంద్ర ప్రభుత్వాన్ని తగదని తెలిపారు. జిల్లాలో ఏసీబీ అనే రాజ్యాంగపరమైనటువంటి వ్యవస్థలు ఉండగా వాటి ద్వారా అవినీతి అధికారులు సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని తెలిపారు. ఇప్పటివరకు వివిధ మండలాల్లో జరిగిన ఆడిటింగ్ ద్వారా అవినీతి దాదాపు 8 కోట్ల రూపాయలు తేలిందని, ఒక కావలి మండలంలోని 42లక్షల రూపాయలు జలదికి మండలం 45 కలిగిరి మండలం 37లక్షలు దత్తులూరు మండల 26 లక్షలు అవినీతికి పాల్పడ్డ ఏపీఎంలను పక్కను కూడా తొలగించ లేదన్నారు. పథకం అవినీతిపై అయిందని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ప్రతి శాతం పెట్టుబడి పెడుతుందని చెప్పడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఇప్పటికైనా అవినీతి అధికారులు తొలగించి ఈ పథకం కొనసాగించాలని ప్రాథమిక స్థాయిలో ఇప్పటికి ఐదు నెలల నుండి కూలీల కు డబ్బులు చెల్లించలేదని వాటిని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ ఎమ్మార్పీఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం కే.నరసింహారావు, చౌటూర్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు సేవలు ఎనలేనివి

● అపర ధన్వంతరి డా.ఎల్లాప్రగడ సుబ్బారావు 131వ జయంతి ● భాస్కర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. కొణతం భాస్కర్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారతీయ వైద్యరంగంలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు సేవలు ఎనలేనివని డా. కొణతం భాస్కర్ అన్నారు. ఎల్లాప్రగడ 131 వ జయంతి వేడుకలు సోమవారం నాడు శంకర అగ్రహారంలోని భాస్కర్ ఆర్థో హాస్పిటల్ ఛాంబర్ నందు జరిగిన కార్యక్రమంలో డా. ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డా. కె.భాస్కర్ మాట్లాడుతూ.. క్షయ రోగ నివారణకు మందులు కనుక్కోవడంతోపాటు బోదకాలు, పాండురోగం నివారణకు మందులు కనుగొన్న మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. విదేశీ దుస్తులను బహిష్కరించి, ఖద్దరు బట్టలు ధరించి పరిశోధనలు కొనసాగించిన దేశభక్తుడు అని ప్రశంసించారు. మానవసేవే మాధవ సేవగా భావించి ఎన్నో పరిశోధన నిర్వహించి, రోగాల నిర్మూలనకు మందులు కనుగొన్నా, ప్రపంచం ఆయనను సరైన రీతిలో గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎన్నో వైవిధ్య పరిశోధనలు చేసిన గొప్ప శాస్త్రవేత్త, వైద్యుడు. సుబ్బారావుకు తగిన గౌరవం అందలేదని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతనికి ఇప్పటికైనా సరైన రీతిలో గుర్తింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలకు ఆయన పేరు పెట్టాలని ఆయన కోరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 1895 జనవరి 12న జన్మించిన ఎల్లాప్రగడ సుబ్బారావు మన ఆంధ్రుడని, ఆయన చేసిన వైద్య పరిశోధనలో ఆరోమైసిన్, పోలిక్ యాసిడ్, హెట్రజాన్ వంటి ఔషధాలు రోజురోజుకి ప్రపంచ మానవాళికి ఉపయోగకరమవుతున్నాయని, నేటి ఆధునిక వైద్య రంగంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పీహెచ్‌పీ నాయకులు డా. కోణతం భాస్కర్‌ను శాలువా, పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, బైరి శంకర్రావు పాల్గొన్నారు.

## వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం వారి వార్షిక క్యాలెండర్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సోమవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. జొన్నవాడ దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రమని పేర్కొన్నారు. భక్తులకు సంవత్సరం పొడవునా జరిగే పూజలు, ఉత్సవాలు, విశేష ధార్మిక కార్యక్రమాలపై సమగ్ర సమాచారం అందించడంలో దేవస్థానం క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేవస్థానం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పన దిశగా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పాలక మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వెంకట శ్రీనివాసులురెడ్డి, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కండలేరుకు టీడీపీ ప్రజాప్రతినిధులు రాక



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాయలసీమ ఎత్తిపోతల పథకంను కూటమి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే రద్దు చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన తప్పుడు ప్రచారంపై ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు మంగళవారం రాపూరు మండలంలోని కండలేరు జలాశయంకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు, శాసన మండల సభ్యులు బీద రవిచంద్ర యాదవ్, కురుగొండ్ల రామకృష్ణ, పాసిం సునీల్ కుమార్ తదితరులు రానున్నట్లు రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు అశోక్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పార్టీ అగ్ర నాయకులందరు కండలేరు జలాశయంకు విచ్చేస్తున్న నేపథ్యంలో మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని బాలాజీ నగర్ సెక్టార్ నందు చిల్లకూరుసంగం అంగన్వాడీ కేంద్రాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నెల్లూరు సీడీపీఓ టి.అరుణ పాల్గొనడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకి సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్వాడి కేంద్రం పరిధిలోని ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పిల్లలతో కలిసి భోగి మంటలు వేసి భోగి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎన్.మంజుల, అంగన్వాడీ కార్యకర్తలు ఉష, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పాల్గొని అర్జీ దారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. అనధికార లేఔట్ల లోని ప్లాట్ల యజమానులు, పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పథకాల ఆవశ్యకతపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. బీపీఎస్ పథకంపై వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు డోర్ టు డోర్ తిరిగి అవగాహన కల్పిస్తున్నారని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నగరవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న నక్ష సర్వేకు ప్రజలందరూ సహకరించి తమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అందజేయాల్సిందిగా కమిషనర్ సూచించారు. ఆస్తులకు సంబంధించిన సరిహద్దు వివాదాలు, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా ఆస్తి యాజమాన్య హక్కు పత్రాన్ని నక్ష సర్వే ద్వారా అందజేయనున్నామని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేందుకు నగరవ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే చేపడుతున్నారని ప్రజలు తమకు సంబంధించిన పూర్తి వివరాలను సచివాలయ కార్యదర్శులకు సర్వే ద్వారా అందజేసి సహకరించాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 3, టిడ్కో హౌసింగ్ 11, టౌన్ ప్లానింగ్ 9, రెవెన్యూ 1, ఇంజనీరింగ్ 6, పబ్లిక్ హెల్త్ 2, ఆప్కాస్ 1, అడ్మినిస్ట్రేషన్ 1, హెచ్ సెక్షన్ 1, మొత్తం 35 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ హిమబిందు, ఎస్ఈ రహంత్ జానీ, పట్టణ ప్రణాళిక విభాగం ఇంచార్జ్ సిటీ ప్లానర్ రఘునాథ రావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిమ్స్ ఆసుపత్రి వైద్యులకు 'ఐకాన్స్ ఆఫ్ హెల్త్ కేర్ 2026 అవార్డు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జనవరి 11న విజయవాడలో టైమ్స్ ఆఫ్ ఇండియా - ఐకాన్స్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డ్స్ 2026 నాల్గవ ఎడిషన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమము నందు ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి, వారి అసాధారణ కృషిని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవనీయ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సమాజానికి విశేష సేవలు అందించిన అవార్డు గ్రహీతలను స్వయంగా సత్కరించారు. కార్డియాలజీ విభాగంలో డాక్టర్ సీఎస్. శ్రీనివాస రాజు, న్యూరోసర్జరీ విభాగంలో డాక్టర్ సి.కృష్ణ మోహన్ 'ఐకాన్స్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డు 2026' అందుకోవడం జరిగింది. ఈ గుర్తింపు వైద్య నైపుణ్యం, రోగుల సంరక్షణ, సేవల అభివృద్ధిపై ఉన్న నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మాట్లాడుతూ.. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందుకుని హాస్పిటల్ పేరు ప్రతిష్ఠలను అగ్ర స్థాయికి తీసుకెళ్లినటువంటి మా సీనియర్ కార్డియాలజీ విభాగ అధిపతి డాక్టర్ సిఎస్ శ్రీనివాస్ రాజుకి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ సి.కృష్ణమోహన్‌కి కిమ్స్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 105 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదు లపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..

▸ముత్తుకూరు పరిధికి చెందిన వ్యక్తిని, అదే ప్రాంతానికి చెందిన అన్నపూర్ణమ్మ అనే మహిళ పొదుపు లీడర్‌గా ఉంటూ, చీటీలు వేయించు కొని 80 లక్షల వరకు కట్టించుకొని ప్రస్తుతం ఎటో వెళ్ళిపోయిందని, ఆచూకీ కనుగొని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸దర్గామిట్ట పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క కుమార్తె అనుమానాస్పదంగా మరణించినట్లు, 2024లో కేసు నమోదు అయినట్లు, లోతుగా దర్యాప్తు జరిపి తన కుమార్తె మరణానికి గల కారణాలు తెలియజేసి న్యాయం చేయాలని కోరారు.

▸ఇందుకూరుపేట పరిధికి చెందిన వ్యక్తిని, చిత్తూరుకు చెందిన మహేష్ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి రెండు లక్షల 85000 నగదు తీసుకొని జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸దగదర్తి పరిధికి చెందిన 66 సంవత్సరాల వృద్ధదంపతులను అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు మరి కొంతమంది తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని అడిగితే బెదిరిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸పొదలకూరు పరిధికి చెందిన 85 సంవత్సరాల వృద్ధుని, తన భార్య కుమారులు సరిగా పట్టించుకోవడంలేదని హాస్పిటల్లో కూడా చూపించడం లేదని జీవనోపాధి కూడా ఇబ్బందిగా ఉందని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸కావలి పరిధికి చెందిన మహిళను, భర్త అత్తమామలు కుటుంబ విషయాలలో వేధిస్తున్నారని, తన భర్త తనకు తెలియకుండానే విదేశాలకు వెళ్లిపోయాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸మనుబోలు పరిధికి చెందిన మహిళ యొక్క కుమార్తె ఆచూకీ కనిపించడం లేదని, మనుబోలు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఉన్నారని, త్వరగా ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.

## స్థలాన్ని సర్వే చేసిన రెవెన్యూ శాఖ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలో నిర్మాణం కానున్న కళ్యాణ మండపానికి ప్రభుత్వ భూమి సర్వే ప్రక్రియ సోమవారం రెవిన్యూ శాఖ అధికారులు చేపట్టారు. గ్రామ సచివాలయం వెంబడి ఉన్న ప్రభుత్వ భూమిని మండల సర్వేయర్ మస్తాన్ తన సహాయక సిబ్బందితో కలిసి సాంకేతిక సర్వే నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు అధికారులు సర్వే చేశారని మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. సర్వే సారాంశాన్ని అధికారులు ఎమ్మెల్యేకు వివరిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు పేర్కొన్నారు.

## నీటి పన్ను రద్దు చేయాలని సీపీఎం ధర్నా



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మురికివాడలలో పేదల నివసించే ప్రాంతాలలో నీటి పన్నులు రద్దు చేయాలని, పేదలను భయభ్రాంతులకు గురి చేసే చర్యలు తక్షణం ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం కింద పేదల నివసించే ప్రాంతాలలో గతంలో నీటి పన్నులు రద్దు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా గత ఐదారు సంవత్సరాలు నుండి వసూలు చేయని, కుళాయి పన్నులు దాదాపు ఒక్కో కుటుంబం 25 వేల నుండి 45 వేల వరకు బకాయిలు ఉన్నారని, మీరు వెంటనే కట్టాలని కోర్టు ద్వారా నోటీసులు పంపించడం దారుణం అని తెలిపారు. రోజువారి కూలి చేసుకునే పేదలు ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తంలో కుళాయి పన్ను చెల్లించాలంటే పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువలన కార్పొరేషన్ అధికారులు స్పందించి మురికివాడలలో, పేదలు నివసించే ప్రాంతాలలో కుళాయి పన్నులు రద్దు చేయాలని వారు కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే.పెంచల నరసయ్య, కే.సతీష్, మాలకొండయ్య, నాగేశ్వర్ రెడ్డి, ఖలీల్, శ్రీనివాసులు, సురేష్, వీర్ల శ్రీనివాసులు జిలాని, శివాజీ, కోటేశ్వరరావు, నజీర్, రమణయ్య, సిహెచ్ రత్నం, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేరా గామ్.. మేరా ధర్ ధార్ శిక్షణ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో జరుగుతున్న ఉత్సవాలు ప్రాచీన వేడుకలు తదితర అంశాలపై అంశాలను పూర్తిస్థాయిలో వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ సెక్రటరీలకు శిక్షణ కార్యక్రమాన్ని రాపూరు ఎంపీడీవో భవాని అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవో కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామపంచాయతీ సెక్రటరీలతో ఆయా గ్రామాల్లో ప్రాచీన సాంప్రదాయాలతో కొనసాగిస్తున్న గ్రామ ఉత్సవాలు, వేడుకలు తదితర అంశాలతో అంశాలు సంబంధించిన పూర్తి వివరాలను నిర్దేశించిన యాప్‌లో అప్లోడ్ చేయాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు.

# ఇంటి స్థలాన్ని కబ్జా చేశారంటూ కలెక్టర్‌కు వినతి




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పొదలకూరు రోడ్డు పక్కన ఎస్టీ కాలనీ సమీపాన యల్లంపల్లి పోలమ్మ ఎన్నో ఏళ్ల నుండి నివాసం ఉంటూ జీవనం సాగిస్తూ కుటుంబ పరిస్థితులు అనుకూలించక జీవనం సాగించేందుకు కష్టతరంగా ఉన్న సమయంలో దిక్కుతోచని పరిస్థితిలో ఆమె వలస బాట పడవలసిన పరిస్థితి ఏర్పడిందని తన పిల్లలు పెద్దవాళ్లు అవుతుండడంతో కష్టపడిన సొమ్మును కూడబెట్టి కొంత కొంతగా తన ఇంటిని ఏర్పరచుకునేందుకు ఇంటికి కావాల్సిన సామాగ్రిని తన స్తోమత తగ్గట్టుగా ఏర్పాటు చేసుకొని తిరిగి మరల వలస బాట పట్టి వెళుతూ వస్తూ ఉండంగా ఆమె కొన్నాళ్లు రాకపోవడంతో ఆమె ఇంటి పక్కన వో లేఅవుట్ ఏర్పడడంతో ఆ లేఔట్‌కు సంబంధించి ఓనర్ ఆమె స్థలాన్ని కబ్జా చేసినట్లు ఆమె జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి తమ గోడును జిల్లా కలెక్టర్‌కి తెలిపి పిజిఆర్ ఎస్‌లో డిసెంబర్ 6వ తారీకు 2025న కంప్లైంట్ చేసినప్పటికీ మండల స్థాయిలో పనిచేస్తున్నటువంటి రెవెన్యూ అధికారులకు చలనం కలగకపోవడం గమనార్హం. అయితే యానాది మహిళ అన్న చులకన భావనతో కనీసం ఆమె వైపు చూడకపోగా ఆమెను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూన్న న్యాయం చేయని పరిస్థితి, కానీ బాధితురాలు విసిగిపోయి అలసిపోయిందనుకున్నారు. కావాలా అధికారులు, సైదాపురం మండలంలో పనిచేసేటువంటి రెవెన్యూ అధికారులు ధనం ఉన్నటువంటి వారికే పనిచేస్తున్నట్లు ఉన్నారని మాలాంటి యానాది కులానికి చెందినవారు చూస్తే చులకన భావంతోనే ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఏదేమైనా 11వ తేదీకు సోమవారం కూడా జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి తమ గోడును జిల్లా కలెక్టర్క వివరించి నాకు న్యాయం చేయాలంటూ తమ ఆవేదన వ్యక్తపరుస్తూ తనను మండల అధికారులు ఎవరు కూడా ఎవరు పట్టించుకోవట్లేదని తమరైన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ పిజిఆర్ఎస్‌లో కంప్లైంట్ చేయడం జరిగిందని యల్లంపల్లి పోలమ్మ తెలిపారు.

# అంగన్‌వాడీకేంద్రంలో కోలాహలంగా సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని బిసికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ముందస్తు సంక్రాంతిసంబరాలను అత్యంత ఘనంగా కోలాహలంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత అతిథిగా హాజరుకాగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చిన్నారులు భోగిమంటలు వేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. ఓ చిన్నారి హరిదాసు వేషధారణ గావించి తదనుగుణంగా హావభావాలు ప్రదర్శించగా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. అసలైన పండుగలను తలపించే విధంగా ఈసంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో పిసునీలత మాట్లాడుతూ.. హిందువులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు అత్యంత ప్రాధాన్యత కలిగినవన్నారు. ఈపండుగలను సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకునే పరిస్థితిని అందరికీ గుర్తుచేసేలా, పండుగలకు చిన్నారులను సంసిద్ధం చేసేలా ఈ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. తమ ఐసిడిఎస్ పరిధిలోని అందరు మహిళలకు, చిన్నారులకు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు సునీలత ఈసందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.సుప్రజ, పి.రాధ, పి.సుధారాణి, డి.పద్మావతి, కె.రమణమ్మ, టి.సునీత, టి.దొరసానమ్మ, షేక్ షకీలా, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఏరియా వైద్యశాలలో రక్త నిల్వల సెంటర్లు స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ విజయ రాణి కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చాలామంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. డాక్టర్ విజయ రాణి మాట్లాడుతూ.. రక్తదానం ఒకరికి ప్రాణదానం చేసినట్టని ప్రతి మనిషి రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునికి ఉందని ప్రతి నెల కూడా యువత రక్తదానం చేయవచ్చని దానివల్ల అనారోగ్య సమస్యలు ఏవి రావని వారు తెలిపారు. కావలి గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం ఎంతో అవసరమని ఆ రక్తాన్ని ఉచితంగా అందజేసి, వారి ప్రాణాలు కాపాడుకొనుటకు ఎంతో సహాయం చేస్తున్న వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్జీవో ల్యాబ్ టెక్నీషియన్స్ వి.శివ కుమారమ్మ, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుడి జయంతి

## జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘన నివాళులు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా, అదే సమయంలో జాతీయ యువజన దినోత్సవంలిలి పురస్కరించుకొని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు లినూనె మల్లికార్జున యాదవ్ కుమారుడు నూనె రుషికేష్ యాదవ్ (యువజన నాయకుడు) నెల్లూరు నగరంలోని లిఅనిల్ గార్డెన్స్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికిలి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రుషికేష్ యాదవ్‌లి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు దేశ యువతకు శాశ్వత స్ఫూర్తి ప్రదాత అని, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవా భావం ఆయన బోధనల సారమని, లేచి నిలబడండి–లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి' అనే ఆయన సందేశం ప్రతి యువకుడు తన జీవితంలో తప్పనిసరిగా ఆచరించాల్సిన మహామంత్రం అని తెలిపారు. అలాగే లిలిజాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. సమాజ మార్పుకు యువతే ప్రధాన శక్తి అని, విద్యతో పాటు విలువలు కలిగిన యువతే దేశ భవిష్యత్తు అని, బాధ్యతాయుతమైన ఆలోచన, సేవా దృక్పథంతో ముందుకు సాగినప్పుడే స్వామి వివేకానందుడి ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకు మురళి రెడ్డి(లాయర్), పేనేటి శ్రీకాంత్(13)వ డివిజన్ ఇన్‌చార్జ్, దివాణం సురేష్ బాబు(53)వ డివిజన్ ఇన్‌చార్జ్, చంటి (రాజ రాజేశ్వరి దేవి ఆలయం బోర్డు మెంబర్)లి హర్ష, మహేష్, భరత్, దినేష్, తిరుమల, సుశాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 20 గ్రామ పంచాయతీల్లో పశు ఆరోగ్య శిబిరాలు

● పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ పి.నిర్మల



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు క్రమ పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ముత్తుకూరు మండల కేంద్రం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి నిర్మల అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పశువుల వచ్చేటువంటి వ్యాధులకు నివారణ చర్య నిమిత్తం వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తామని అసిస్టెంట్ డైరెక్టర్ పేర్కొన్నారు. పశు వైద్య శాఖ వైద్య బృందాలు ఆయా గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తాయని ఏడి తెలిపారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి పరిశ్రమ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జంతు హింస నివారణపై సమీక్ష



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జంతు హింస నివారణ పై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో జంతు హింస నివారణ చేపట్టవలసిన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కోడిపందాలు జూదం నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు ఎస్ఎం హమీద్ ఎంపీడీవో కే.శ్రీనివాసులు రెడ్డి ఏఎస్ఐ జయరాజు డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోనుపల్లిలో గ్రామ సమస్యల పరిష్కార వేదిక



**రాపూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో స్థానికంగా అపరిచితంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న సదుద్దేశంతో జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన ఒక నెల- ఒక గ్రామం-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా సోమవారం 2వ పర్యటన నేపథ్యంలో మండలంలోని గోనుపల్లిలో రాపూరు తహసీల్దార్ పి.లక్ష్మీనరసింహ గ్రామ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో గోనుపల్లి గ్రామంలో స్థానిక ప్రజలు అనేక సమస్యలను తహసీల్దార్ లక్ష్మీనరసింహం దృష్టికి తీసుకువచ్చారు. మండల తహసీల్దార్ పరిధిలో చేయగలిగిన సమస్యలను అక్కడే పరిష్కరించడం జరిగిందని, తమ పరిధిలో చేయలేని పనులను జిల్లా, డివిజనల్ అధికారులకు పంపడం జరిగిందని రాపూరు తహసిల్దార్ పి.లక్ష్మీ నరసింహ తెలిపారు.

# నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ న్యాయవాది రాజు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సీనియర్ న్యాయవాది ఓ వెంకట రాజు సోమవారం నాడు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో హైకోర్టు ప్రాంగణంలోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో కార్యదర్శి పద్మలత ఎదుట నామినేషన్ దాఖలు చేశారు.

# యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి: వీఎస్‌యూ వీసీ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి వర్సిటీలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కాకుటూరు క్యాంపస్‌లో సోమవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్వామి వివేకానందుని ఆదర్శాలు యువతకు ఎప్పటికీ మార్గదర్శకమని అన్నారు. యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ఆచరణలో పెట్టడం ద్వారా సంస్థ, సమాజం, దేశ అభివృద్ధికి దోహదపడతారని పేర్కొన్నారు. 'లేచిరండి, మేల్కొనండి, లక్ష్యం చేరేవరకు ఆగవద్దు' అనే స్వామి వివేకానందుని పిలుపు ప్రతి యువతీ యువకుడి జీవితానికి దిశానిర్దేశకమని తెలిపారు. స్వామి వివేకానందునికి మాతృభూమి పట్ల ఉన్న నిబద్ధత, దేశభక్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని వీసీ కొనియాడారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు జతిన్ దాస్ దేశభక్తిని స్మరిస్తూ, యువతలో త్యాగభావన, దేశసేవ పట్ల అంకితభావం మరింత పెంపొందాల్సిన అవసరం ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయ లక్ష్యాలను సాధించేందుకు సమిష్టి కృషి, ఐక్యత అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఉదయ్ శంకర్ అల్లం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. ఆర్.మధుమతి, డా. సి.కిరణ్మయి, అల్లం యశ్వంత్, డిగ్రీ వాల్యుయేషన్ ఎగ్జామినర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆత్మవిశ్వాసం, సహనం, దేశభక్తి కలిగి ఉండాలని యువతకు స్వామి వివేకానంద పిలుపునిచ్చారని డిప్యూటీ డిఈఓ, కావలి డివిజన్ జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ అధికారి యం. హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ యువకుడు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం చేరేందుకు కృషి చేయాలని అన్నారు. గత ఆరు నెలలుగా జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పాఠశాలలలో అనేక అవగాహనా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని, ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ.. మారుతున్న సమాజానికి అనుకూలంగా మార్పును ఆహ్వానించని ఏ వ్యవస్థ అయినా పతనం కాక తప్పదు, మార్పు ఒక ప్రవాహం లాంటిది ఆహ్వానిద్దాం అని స్వామివివేకానంద అన్నారని, వారి బోధనలు ఎల్లప్పుడూ, యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె.హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్న కుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ జి. హరనాథ్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు.

# సందడికానరాని సంక్రాంతి

● కనుమరుగైన సాంప్రదాయాలు ● ధరలభారం, నాగరికతలో మార్పు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గంగిరెద్దులు లేవు.. రంగవల్లులు, గొబ్బెమ్మలు లేవు.. భోగిమంటలుస్వల్పం.. ప్రాచీనసాంప్రదాయాలు కనుమరుగు.. పక్షులకికిలారావాలు వినపడవు.. హరిదాసుల కీర్తనల సందడి కరువు.. పిండివంటలు మొక్కుబడిగానే.. దుస్తులు రెడీమేడ్.. నాగరికతలో మార్పులు.. అధునాతన ఫ్యాషన్స్, ఆన్‌లైన్‌దుస్తుల బుకింగ్‌లు.. తదితర పరిణామాలతో పదిరోజుల ముందునుండే సందడిసందడిగా ఉండే సంక్రాంతి పండుగలు నేడు ఆవిధంగా కానరావడం లేదు. ఈపండుగ మరో రెండు రోజుల్లో ఆరంభం కానుండగా ఎలాంటి సందడి, సంబరాల ఆనవాళ్ళు ఏమాత్రం కానరావడం లేదు. ప్రాచీనకళ తప్పినరీతిలో కన్పిస్తోంది. హిందువులకు ఏడాదిలో ఎన్నో పండుగలున్నా సంక్రాంతికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందేది. పెద్దపండుగ అని కూడా పిలుస్తుండేవారు. 3రోజులపాటు నిర్వహించే ఈపండుగల్లో తొలిరోజు భోగి, రెండవరోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగ కాగా అత్యంత సంబరంగా కోలాహలంగా జరుపుకునేవారు. పల్లెసీమల్లో ఈపండుగ సందర్భంగా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గ్రామాల్లో కోడిపందాలు, వీధులవెంబడి హరిదాసుల కీర్తనాలాపనలు, సంభావనలకోసం వచ్చే పగటివేషగాళ్ళు, గంగా, గౌరీసంవాద ప్రతిమలతో వచ్చేవారు తదితరాలు సందడి చేస్తుండేవి. చిన్న,పెద్ద, ఆడా, మగా తేడాలేకుండా అందరూ ఈసంబరాలను జరుపుకుంటుండేవారు. అందరూ నూతన వస్త్రాలు ధరించి అట్టహాసంగా కన్పిస్తుండేవారు. ప్రతిఏటా జనవరి 13, 14, 15 తేదీల్లో ఈపండుగలు వస్తుండగా ఈదపా తిథులు, నక్షత్రాలు, ఘడియల ఆధారంగా 14, 15, 16 తేదీల్లో జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈపండుగలకు 10రోజుల ముందే పొలాల్లో పచ్చని పైర్లు, చెట్లమీద పక్షుల కికిలారావాలు విన్పిస్తుండేవి. తెల్లవారుఝామునుండే హరిదాసులు ఇత్తడిపాత్రలను నెత్తినపెట్టుకొని తగిన వేషధారణలతో కీర్తనాలాపనలు విన్పిస్తుండేవి. ప్రాత:కాలంలోనే మహిళలు తమ ఇళ్ళముంగిట రంగవల్లుల తీర్చిదిద్ది వాటి మధ్యలో గుమ్మడిపూలతో గొబ్బెమ్మలు పెట్టేవారు. పగటివేషగాళ్ళు ఇళ్లవద్దకు వచ్చి హావభావాలతో సంభావనలు స్వీకరిస్తుండేవారు. కొత్త దుస్తులకోసం దర్జీలవద్ద రద్దీగా ఉంటుండేది. ఈపండుగలకు ధని,పేదా తేడాలేకుండా అందరూ నూతన వస్త్రాలు ధరిస్తుంటారు. వారం ముందునుండే ఇళ్ళలో ఘుమఘుమలాడేలా అరిసెలు, లడ్లు, తదితర పిండివంటలు తయారుచేసుస్తుండేవారు. జీవనోపాధి, ఉద్యోగరీత్యా ఏఏ ప్రాంతాల్లో ఉన్నవారంతా ఈపండుగలకు స్వగ్రామాలకు చేరుకుంటుండేవారు. తొలిరోజు భోగిపండుగ కాగా ఒక్క రోజు ముందునాటికే భోగిమంటలు పోటాపోటీగా వేయడానికి తాటిమట్టలను సిద్ధం చేస్తుండేవారు. యువత పోటీగా పెద్దపెద్ద భోగిమంటలు వేస్తుండేవారు. అందరూ భోగిమండల అనంతరం తలంటుస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించేవారు. మర్నాడు సంక్రాంతి పండగను భక్తిప్రపత్తులతో నిర్వహించుకొని తమ ఇళ్ళలో గతంలో మరణించిన పెద్దలను తలచుకుంటూ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. అందుకే పెద్దపండుగ అని పిలుస్తుంటారు. పేదసాదలకు దానధర్మాలు చేస్తుండేవారు. మూడవరోజు కనుమ పండుగను పశువులపండుగ అంటారు. ఆరోజు పశువులను పూజించి ఏరువాక సాగించడం, పొలాల్లో దిష్టికి శీతకుండలను ఏర్పాటు చేసేవారు. పొలాల్లో పొలి కూడా పెట్టేవారు. అయితే ఆర్థికమాంద్యం, ధరలపెరుగుదల, అధునాతన నాగరికత, యాంత్రికజీవనం, సకాలంలో పంటలు చేతికొచ్చే పరిస్థితి లేకపోవడం,కోడిపందాలపై చట్టపరమైన ఆంక్షలు తదితర కారణాలతో పండుగను సాధారణంగా నిర్వహించుకునే పరిస్థితి కన్పిస్తోంది. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు కానరావడం లేదు. ప్రాచీనసాంప్రదాయాలు క్రమేణా కనరుమరుగయ్యాయి. రెడిమేడ్ దుస్తులతోపాటు రెడీమేడ్ పిండివంటలు కూడా వినియోగిస్తుండడంతో ఈ సంక్రాంతి పండుగ వాతావరణం సాదాసీదాగా సందడిలేకుండా సాగుతోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈసండుగలను సాధారణంగా నిర్వహించుకుంటుండడం కళతప్పినట్లుగా ఉందని వయోవృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింతగా అధునాతనంగా మారే పరిస్థితి ఉందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధిలో సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం 4.గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ ధార్మిక సంస్థ నందు కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో దేవస్థానం ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులచే సంక్రాంతి సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమములో ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు, తోక్కుడు బిళ్లలు, కుందూళ్ళు, కోలాటం, వివిధ రకముల కార్యక్రమాలతో కోలాహలంగా నిర్వహించడం జరిగాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో నామినేషన్లు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో నెల్లూరుకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాదులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ న్యాయవాది సత్తు అంకయ్య సోమవారం నామినేషన్లను రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో కార్యదర్శి పద్మలత ఎదుట దాఖలు చేశారు. వీరితోపాటు రంగంలో ఉన్న నెల్లూరు సీనియర్ న్యాయవాదులు డి.ఫణి రత్నం, ఎస్ఆర్‌వి రోజ్దార్ కూడా గత శనివారమే నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 13 న జరుగనున్న ఈ ఎన్నికలలో షెడ్యూల్ ప్రకారం రేపటితో నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుంది. ఇప్పటికే సుమారు 140 మంది న్యాయవాదులు నామినేషన్లు వేసారు. నామినేషన్ల పరిశీలన ఈనెల 16 17 తేదీలలో జరుగనుంది. 17వ తేదీ సాయంత్రం అర్హులైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు.

## మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి పర్యటన నేడే

▶ ఆరు వీపీఆర్ వాటర్‌ప్లాంట్లు ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పర్యటించనున్నారు. విపిఆర్ అమృతధార పథకం ద్వారా నిర్మించిన ఆరు మినరల్‌వాటల్‌ప్లాంట్లను, పలు సిమెంట్‌రోడ్లను మంత్రి, ఎంపిలు ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన మౌళికవసతులు కల్పనే లక్ష్యంగా మంత్రి, ఎంపిలు ఈ కార్యక్రమానికి రానున్నారని మంత్రి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి, ఎంపి ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. పార్లమెంట్‌సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తమ విపిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరు వాటర్‌ప్లాంట్లను, ప్రభుత్వం ద్వారా 69లక్షలరూపాయలతో నిర్మించిన సిమెంటురోడ్లను వారు ప్రారంభించనున్నారు. ఏఎస్‌పేట మండలం మదారాబాదులో 22.80 లక్షలతో జలజీవన్‌మిషన్ ద్వారా నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని కూడా ప్రారంభించనున్నారు. అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాళెం, ఏఎస్‌పేట మండలం మదారాబాదు, మండకేంద్రమైన సంగం, చేజర్ల మండలం ఎన్.వి.కండ్రికల్లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మించిన వాటర్‌ప్లాంట్లను, సిమెంటు రోడ్లను మంత్రి రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ప్రారంభిస్తారని వారు తెలిపారు.

# జోరుగా పంప్ హౌస్ నిర్మాణా పనులు

- కృష్ణపట్నం, శ్రీసిటీ, వెంకటగిరి పారిశ్రామిక వాడలకు నీరు సప్లై
- కెవిఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా లిమిటెడ్ సారధ్యంలో నిర్మాణ పనులు
- సంక్రాంతిపల్లి పికప్ ఏరు వద్ద జోరుగా కాంక్రీట్ నిర్మాణ పనులు
- కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మాణం.?
- పంప్ హౌస్ నుండి మూడు ప్రాంతాలకు పైప్లైన్ ద్వారా నీటి సరఫరా
- ప్రాజెక్టు, ఏపీఐఐసి, ఇంజనీరింగ్ అధికారులు లేకుండానే ? జోరుగా బెడ్ కాంక్రీట్ నిర్మాణా పనులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా కోట్లాది రూపాయల వ్యయంతో ఏపీఐఐసీ ద్వారా పారిశ్రామికవాడలకు నీటి సరఫరాను అందించాలన్న సంకల్పంతో పంపు హౌస్ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని సంక్రాంతి పల్లి పికప్ ఏరు ప్రాంతంలో ఏపీఐఐసీ ద్వారా కోట్లాది రూపాయల నిధులతో పైప్ లైన్స్ ఏర్పాట్లు భాగంగా పంప్ హౌస్ నిర్మాణాపనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పంప్ హౌస్ నిర్మాణా పనులకు అవసరమైన బెడ్ కాంక్రీట్ పనులు సోమవారం జరిగాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అదాని కృష్ణపట్నం పోర్ట్, తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ, వెంకటగిరి నియోజకవర్గం లోని పారిశ్రామికవాడలకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు రాపూరు మండలంలోని సంక్రాంతిపల్లి పికప్ ఏరు దగ్గర సత్యసాయి గంగా కెనాల్ 2వ కిలోమీటర్ ప్రాంతంలో పంప్ హౌస్ నిర్మాణా పనులు జోరుగా సాగుతున్నాయి. పంప్ హౌస్ నిర్మాణా పనులను ప్రముఖ నిర్మాణా సంస్థ కేవిఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా లిమిటెడ్ సారథ్యంలో నిరంత్రాయంగా శరవేగంగా సాగుతున్నాయి. మంచి నాణ్యత ప్రమాణాలతో పంప్ హౌస్ నిర్మాణా పనులకు సంబంధించి బెడ్ కాంక్రీటు పనులు ఊపందు కున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో అతిపెద్ద ప్రాజెక్టు పనులు రాపూరు మండలంలో జరుగు తుండడం ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్మాణా యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతర్రాష్ట్ర కార్ల దొంగల ముఠాకు చెక్

- ఒకరు పరారీ ఇద్దరు ముద్దాయిల అరెస్ట్
- కోటి 20 లక్షల విలువగల ఐదుకారులు స్వాధీనం
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అజితా వేజెండ్ల వెల్లడి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సులభతరంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో స్నేహితులే ముఠాగా ఏర్పడి పథకం ప్రకారం ఇతర రాష్ట్రాల్లో కార్లు దొంగతనాలకు పాల్పడుతూ వాటిని తీసుకొచ్చి నెల్లూరు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో తక్కువ ధరకు విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దర్గామిట్ట పోలీసులకు వచ్చిన సమాచారం ప్రకారం టౌన్ ఇన్‌చార్జ్ డిఎస్పి ఆధ్వర్యంలో దర్గామిట్ట సిఐ వారి సిబ్బంది ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్నమయ్య సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా ఉన్న ఏ2,ఏ3 లను సోమవారం అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా ఏ1, ఏ2, ఏ3 ముద్దాయిలు ముఠాగా ఏర్పడి ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో కార్ల దొంగతనాలకు పాల్పడుతూ వాటిని నెల్లూరు ప్రాంతానికి తీసుకువచ్చి ఏ2 తూపిలి శివ, ఏ3 పరవస్తు లక్ష్మణ్ కుమార్ వారికి ఉన్న కారు షెడ్‌లో దొంగలించిన కార్లు ఉంచుకొని కారు నెంబర్ ప్లేట్లు మార్చి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నెంబర్ ప్లేట్లు అమర్చి కార్లకు సంబంధించి డూప్లికేట్ రికార్డుల జిరాక్స్ కాపీలను ఉపయోగించి సాధారణ వాహనాలుగా చూపిస్తూ నెల్లూరు, చుట్టుపక్కల ప్రాంతాలలో అక్రమంగా తక్కువ రేట్లకు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వారి దగ్గర నుంచి కోటి 20 లక్షల విలువచేసే ఐదు కారులను స్వాధీనం చేసుకొని ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఏ1 పరారీలో ఉన్నట్లు ఆ ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. చాకచక్యంగా వ్యవహరించి ముఠా గుట్టు రట్టు చేసి పై నేరస్తులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన నెల్లూరు టౌన్ ఇన్చార్జి డిఎస్పి ఎం.గిరిధర్ రావు, దర్గామిట్ట పోలీస్ స్టేషన్ సీఐ బి.కళ్యాణ్ రాజు, ఎస్ఐ వి.బ్రహ్మయ్య, క్రైమ్ సిబ్బంది వేణు, మహేంద్ర, కాజా, శామ్యూలను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీవారి నిత్యఅన్నదాన పథకంకు లక్ష విరాళం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలో శ్రీవారి నిత్య అన్నదాన పథకంకు తిరుపతి నగరానికి విజయపురం కాలనీ చెందిన కీ.శే వెల్లంపల్లి సరోజమ్మ ఆమె ధర్మ రాజయ్య జ్ఞాపకార్థం వారి సోదరుడు జొన్నా శ్రీకాంత్ రూ. 1,00,000 నగదు రూపంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణా ధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డికి సోమవారం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి స్వామివారి దర్శనంతోపాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగిందని దేవస్థానం ఉప కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## రాజరాజేశ్వరి సన్నిధిలో సంక్రాంతి సంభరాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరము దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు కమీషనరు, దేవదాయశాఖ, విజయవాడ వారి ఆదేశానుసారం సంక్రాంతి సంభరాలు జనవరి 12 నుంచి జనవరి 16 వరకు 5 రోజులు పాటు నిర్వహించుట జరుగుచున్నది. సోమవారము నాడు మొదటి రోజు కోలాట నృత్య ప్రదర్శనలు, 13వ తేదీ మంగళవారము లెమన్ ఒ స్పూన్ పోటీలు,14వ తేదీ బుధవారము భోగి పండుగ నాడు దేవతల వేషధారణ పోటీలు,15వ తేదీ గురువారము సంక్రాంతి పండు నాడు హరిదాసులకు వస్త్ర బహుకరణ, ముగ్గుల పోటీలు, 16వ తేదీ కనుమ పండుగ నాడు పారువేట ఉత్సవాలు, గోవులకు, గంగిరెద్దులకు విశేష అలంకరణ గోపూజ కార్యక్రమం భక్తులందరిచేత చేయించబడును. ఇందులో భాగంగా మొదటి రోజు సోమవారము నాడు దేవస్థాన ప్రాంగణములో కోలాట నృత్య ప్రదర్శనలు సాయంత్రం 5.00 గంటల నుంచి రాత్రి 7.00గంటల వరకు నిర్వహించుట జరిగింది. ఇందులో 3 బృందాల కోలాటం వారు పాల్గొనటం జరిగింది. 5 రోజులలో పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి క్రింద 3వేలు, రెండవ బహుమతి క్రింద 2వేలు, మూడవ బహుమతి క్రింద ఒక వెయ్యి పారితోషికం ఇవ్వడం జరుగుచున్నది. ఆసక్తి గల భక్తులు ఆఫీసు కార్యాలయము నందు వచ్చి పేరు నమోదు చేసుకొని పోటీలలో పాల్గొనవలసనదిగా ఆలయ ఈఓ తెలిపారు. పై కార్యక్రమాలలో ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి, దేవస్థాన ఛైర్మన్ అండ్ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, వేదపండితులు దేవస్థాన సిబ్బంది ఆధ్వర్యంలో జరుగును.

# పిడూరు కాగితాలపూరు గ్రామాలకు త్రీఫేస్ కరెంటు



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు త్రీఫేస్ ఆర్డీఎస్ఎస్ పథకం కింద నాణ్యమైన కరెంటు సరఫరా చేయడం ఒక వరం అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. మండలంలోని పిడూరు కాగితాల పూరు గ్రామాలలో సోమవారం సాయంత్రం ఆర్డీఎస్ఎస్ పథకం (రేవామ్స్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) కింద త్రీఫేస్ కరెంటు సరఫరా ప్రారంభించారు. రాష్ట్రంలో 7500 కోట్లు. నెల్లూరు జిల్లాలో 512 కోట్లు. సర్వేపల్లి నియోజకవర్గంలో 105 కోట్లు నిధులు ఖర్చు చేసి త్రీఫేస్ కరెంటు కోసం ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలో 58 ఫీడర్లు. 21సబ్ స్టేషన్లు. ఈ పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. డిపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ కంపెనీ వేగవంతంగా ఈ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సందర్భంగా ఆదేశించారు. పిడూరు యాచవరం గ్రామంలో ఒక కోటి అరవై లక్షలు 770 ఇల్లు ఫేస్ కరెంటు ఇస్తున్నామని తెలిపారు. అలాగే కాగితాలపూరు గ్రామంలో రెండు కోట్ల పదిలక్షలతో 580 ఇల్లు 24 కమర్షియల్ వాటికి త్రీఫేస్ నాటిమైన కరెంటు సరఫరా చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. త్రీఫేస్ కరెంటు వల్ల నాణ్యమైన విద్యుత్తు ఇంతకుముందు జరిగిన అంతరాయాలు నోవోల్టేజీ ఇబ్బందులను అధిగమిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఇక్కడ త్రీఫేస్ కరెంటు బటన్ నొక్కి ఎమ్మెల్యే ప్రారంభించగానే అందరూ చప్పట్లు కొట్టారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కాగితాల పూరు గ్రామంలో ఆ గ్రామ నీటి సంఘం అధ్యక్షులు వెడిచర్ల వెంకటరమణారెడ్డి, ఆయన సోదరుడు ఎమ్మెల్యే క్లాస్మేట్ వెడిచర్ల రాఘవరెడ్డి. వెడిచర్ల దినేష్ రెడ్డి, గోను దశయ్య, చల్ల గిరి చిట్టి బాబు. వేమా కిరణ్. కోవూరు కిష్టయ్య గోనుసుబ్బయ్య, గోను డేవిడ్ అడపాల సతీష్ రెడ్డి. గుమ్మా దిలీప్ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. పూర్ణకుశీభంతో మాతో గ్రామానికి ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శిలాపలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం త్రీఫేస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీ ట్రాన్స్కో ఎస్సీ రాఘవేంద్ర, తహసిల్దార్ రమాదేవి. ఎంపీడీవో కే జలజాక్షి. సిఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ శివ రాకేష్, డీఈ సుబ్రహ్మణ్యం. ఈఈ లక్ష్మీనారాయణ, ఏఈ కన్స్ట్రక్షన్ కే పరంధామయ్య. ఏడీఈ సురేష్ బాబు, ఏఈ వెంకట్రావు. మనుబోలు ఏపీ ట్రాన్స్పోర్ట్ ఏఈ. అనిల్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్. లైన్మెన్ కే.శేషయ్య. జేఎల్ఎం



రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. ఏంసి ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. మనుబోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సొసైటీ ఛైర్మన్ పొన్నూరు రామకృష్ణయ్య, కనుపూరు కాల్వ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు. పిడుగురు సర్పంచ్ తిక్కవరపు వెంకురెడ్డి, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, మనుబోలు నీటి సంఘ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. రాష్ట్ర రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మడమనూరు నీటి సంఘం అధ్యక్షులు నూనె లక్ష్మయ్య యాదవ్, ఎస్కె. అమీర్ బాషా. పార్టీ నాయకులు వెందోటి భాస్కర్ రెడ్డి. లక్ష్మీనరసింహాపురం సర్పంచ్ కడియాల సునీల్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు కృష్ణయ్య నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు కర్యావుల మధు నాయుడు, కర్యావుల మురళి నాయుడు, (ఎల్ఐసి) చదలవాడ కృష్ణమ నాయుడు, కలికి రమేష్ రెడ్డి. పిడూరు సురేష్, చల్లగిరి ప్రసాద్, ఏళ్ల యానాది నాయుడు, మన్నారపు రఘురామయ్య, పి.రామకృష్ణ, పొట్టేళ్ల మస్తాన్, సుదీర్, వై.సుబ్బయ్య సుబ్రహ్మణ్యం, ఏఈలు, శరత్, కసనా నాయక్, ఆర్ఐ అరుణ్ తేజ, సీసీ వెంకటేశ్వర్లు, ఏపీఎం రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.